01ATP07_01ATP07.qxd 05-08-2023 PM 10:53 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 06 ఆగస్టు 2023 పేజీలు : 04

మద్యం మత్తు..ప్రాణాలు చిత్తు..!

- తాడిపత్రి రూరల్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం
- విందు చేసుకొని వస్తూ విగతజీవులైన నలుగురు స్నేహితులు

నుజ్జునుజ్జైన కారు

ఘటనా స్థలంలోనే మృతిచెందిన మోహన్‌రెడ్డి, విష్ణుచౌదరి, నరేష్‌రెడ్డి

తాడిపత్రి,ఆగస్టు5, ప్రభాతవార్త

సెకండ్ హ్యాండ్ కారు కొన్న సందర్భంలో ఓ స్నేహితుడిస్తున్న విందుకు హాజరై తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు విగతజీవులైన సంఘటన తాడిపత్రి మండలం రావివెంకటాంపల్లి వద్ద శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. తాడిపత్రిలో వివిధ కాలనీలకు చెందిన నలుగురు స్నేహితులు మోహన్‌రెడ్డి, మధుసాగర్‌రెడ్డి, నరేష్, విష్ణు కలసి అనంతపురం వైపునున్న ఓ హోటల్‌లో విందు చేసుకునేందుకు వెళ్లారు. సెకండ్‌హ్యాండ్ కారు కొన్న సందర్భంగా ఓ స్నేహితుడు ఇచ్చిన పార్టీకి వీరందరూ హాజరై మద్యం సేవించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ పార్టీ నుంచి తాడిపత్రిలోని తమ ఇళ్లకు తిరిగి వస్తుండగా రావివెంకటాంపల్లి వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టింది. దీంతో మోహన్‌రెడ్డి, నరేష్, విష్ణులు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. మధుసూదన్‌రెడ్డిని నవేరా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య, సీఐ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎస్సై గౌస్ మహమ్మద్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి మృతదేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వారి బంధువులు, పట్టణవాసులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా వీరిలో మధుసూదన్‌రెడ్డికి మినహా తక్కిన వారికి వివాహం కాలేదు. టీచర్స్ కాలనీలో ఉంటున్న మోహన్‌రెడ్డి, శ్రీనివాసపురంలో ఉంటున్న మధుసూదన్‌రెడ్డిలు వడ్డీల వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. వీరిద్దరూ కోటీశ్వరుల స్థాయికి ఎదిగినట్లు తెలుస్తోంది. ఇక కడపరోడ్డులోని విల్లాలో నివసిస్తున్న విష్ణు బీటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగవేటలో ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు, కౌన్సిలర్ కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలు ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒకే సంఘటనలో నలుగురు తాడిపత్రి వాసులు ప్రాణాలు కోల్పోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మధుసాగర్‌రెడ్డి (పాత చిత్రం)

రేణిగుంటలో చంద్రబాబునాయుడుని కలిసిన పిజెఆర్

- పసుపుదళం గర్జిస్తే తట్టుకోలేవు జగన్‌రెడ్డి - టిడిపి సీనియర్ నేత పిజెఆర్

నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడుతున్న పిజెఆర్

అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో

అస్తవ్యస్తంగా తయారైన రాయలసీమ ప్రాజెక్టుల్లో ప్రభుత్వ తప్పులు ఎత్తి చూపుతున్నారనే అక్కసుతో వైసీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని శనివారం చిత్తూరు టిడిపి నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇంతకు రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యలపై పోరాడుతాం అన్నారు. పుంగనూరులో నారాచంద్రబాబు నాయుడు వచ్చే మార్గంలో రాళ్ల దాడి జగన్‌రెడ్డి ప్రణాళికలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రేరణ ఉందన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా వైసీపీ సైకోల ప్రవర్తన ఉందని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాన్వాయర్‌పై చేసిన రాళ్ల దాడిని ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి నేతలను రెచ్చగొట్టేలా, వైసీపీ శ్రేణులను ప్రేరేపించడం దుర్మార్గమన్నారు. వైసీపీ శ్రేణులు అడ్డంగా పెట్టిన లారీని తీయాలని అడిగిన టిడిపి నేతలపై, పోలీసులతో లాఠీ చార్జీ చేయడం దారుణమన్నారు. చంద్రబాబు భద్రతకు సంబంధించి పోలీసులు స్టాండింగ్ ఆర్డర్లను ఉల్లంఘిస్తున్నారు. వైసీపీ శ్రేణులు దాడులకు తెగబడుతున్నా, పోలీసులు ప్రేక్షక పాత్రకే పరిమితమై వారిని అడ్డుకోక పోవడం వ్యవస్థలు ఎంతలా దిగజారుతున్నాయో అర్థమవుతున్నాయన్నారు. చంద్రబాబు పర్యటనల్లో తగిన భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమవడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. దాడులకు పాల్పడిన వైసీపీ వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. పులివెందులలో నారా చంద్రబాబునాయుడుని సభకు వచ్చిన జనసంద్రాన్ని చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని అడ్డం పెట్టుకుని టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించారన్నారు. మీ పతనం ఆల్‌రెడీ మొదలైంది. ఎమ్మెల్సీ ఎలక్షన్లలో టీడీపీ వైపే మగ్గు చూపుతున్నారన్నారు. అల్లర్లు సృష్టిస్తే ప్రజల ప్రాణాలకు అపాయం ఉంది అని తెలిస్తే చంద్రబాబునాయుడు సభకు ఎవరు రారని పథకం ప్రకారం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అల్లర్లు సృష్టించారు. గతంలో జగన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు చంద్రబాబునాయుడు కంటికి రెప్పలా కాపాడారన్నారు. అప్పుడు చంద్రబాబు నాయుడు అనుకుని ఉంటే మీరు పాదయాత్ర కూడా చేసే వారు కాదన్నారు. చంద్రబాబునాయుడు ఇప్పుడు ఒక మాట చెబితే ఎక్కడికి అక్కడ పసుపుదళం వైసీపీ ఎమ్మెల్యేలపై తిరగబడుతారన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లాలోకి ఎలా అడుగు పెడతారో చూస్తామన్నారు. కేవలం నారా చంద్రబాబునాయుడు మాటలకు కట్టుబడి తెలుగు తమ్ముళ్లు ఉన్నామన్నారు. జగన్‌రెడ్డి అల్లర్లు సృష్టించడం వల్ల సంఘవిద్రోహిగా చరిత్రలో నిలిచిపోతాడు అన్నారు. ఇలా అల్లర్లు సృష్టిస్తే, వైసీపీని పూర్తిగా భూస్థాపితం ప్రజలే చేస్తారన్నారు. ఇప్పటికైనా తెలుసుకుని ఒక మనిషిలా వ్యవహరించాలన్నారు. తాటాకు చప్పుళ్లకు ఎవరు బెదరని ఎన్ని అడ్డంకులు సృష్టించిన 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - రైతులు డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్

డ్రిప్ పరికరాలను పంపిణీ చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్‌పి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, భూగర్భ గనులశాఖామంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి పథకం కింద కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాలకు సంబంధించిన డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, తదితరులతో కలిసి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో తొలివిడతగా 223 మంది రైతులకు చెందిన 306 హెక్టార్లకు సంబంధించి 2.59 కోట్ల విలువైన డ్రిప్ పరికాలను 2.12 కోట్ల సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 1934 మంది రైతులకు సంబంధించి 2,696 హెక్టార్లకు 19.86 కోట్ల విలువ చేసే డ్రిప్ పరికరాలను 16.03 కోట్లు సబ్సిడీతో అందించామన్నారు. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గం పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలివిడతగా 173 మంది రైతులకు చెందిన 198 హెక్టార్లకు సంబందించి 1.96 కోట్ల విలువ చేసే డ్రిప్ పరికరాలను 1.55 కోట్ల సబ్సిడీతో రైతులకు అందచేశామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 784 మంది రైతులకు చెందిన 919.45 హెక్టార్లకు సంబంధించి 6.92 కోట్ల విలువచేసే పరికరాలను 5.33 కోట్ల సబ్సిడీతో అందించామన్నారు. రైతులకు అన్ని విధాల మేలు చేయడమే ధ్యేయ ంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు సబ్సిడీతో అందించిన డ్రిప్ పరికరాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ప్రతి దశలోను అండగా వుంటున్నారన్నారు. రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను ప్రభుత్వం అందిస్తోందని పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్‌జైన్, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆర్డీఓ మధుసూదన్, ఉద్యానశాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, రైతులు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గాల సమీక్ష నిర్వహణ

- సమస్యలకు సంతృప్తికరమైన పరిష్కారాలు చూపించాలి
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పనిచేయాలి
- రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్

సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గాల సమీక్షను నిర్వహిస్తున్నామని జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి, విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్రసాంకేతిక, భూగర్భగనులశాఖమంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం నిర్వహించిన కళ్యాణదుర్గం , గుంతకల్లు శాసనసభ నియోజకవర్గాల అభివృద్ధి సమీక్ష సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని జిల్లాల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రుల ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో వేర్వేరుగా సమీక్షలను నిర్వహించాలని ఆదేశించారన్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు అన్ని విధాల సహకరించడం కోసం నియోజకవర్గాల సమీక్షను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆయా నియోజకవర్గాల సమీక్షల్లో దీర్ఘకాలింగా పెండింగ్ వున్న సమస్యలు, రెండు మూడు నెలల్లో పూర్తి చేసే పనులు, ప్రభుత్వ పరంగా నిధులు సమకూర్చే పనులు చేపట్టడం, శాసనసభ్యులకు ఎన్నికలకు ముందు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని ప్రభుత్వం ఈ సమీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గం సమీక్ష :

ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ సంక్షేమశాఖమంత్రి ఉషాశ్రీచరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో కళ్యాణదుర్గం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు దగ్గరగా వెళ్లామని, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యామన్నారు. అనంతరం కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాలకు సంబంధించి శాఖల వారిగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులు అంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు.

గుంతకల్లు నియోజకవర్గం సమీక్ష :

గుంతకల్లు ఎమ్మెలే య వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ

మిగతా 2లో...

చంద్రబాబు ప్రేరణతోనే టిడిపి గూండాలు దాడి చేశారు

- మంత్రి పెద్దిరెడ్డిపై అక్కసుతోనే దాడులు - వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు, నాయకుల విమర్శ

మీడియాతో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు

హిందూపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు రెచ్చగొట్టినందు వల్లే టిడిపి గుండాలు పోలీసులపై, వైసిపి కార్యకర్తలపై దాడి చేశారని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక, ఆ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, తదితరులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే గని, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు ఎమ్మెల్యేగా వున్న కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుండగా టిడిపి రోజురోజుకు బలహీన పడుతోందని దీనిని తట్టుకోలేక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరులో టిడిపి కార్యకర్తలు విధ్వంసానికి దిగేలా చంద్రబాబు కుట్ర చేశారని విమర్శించారు. రక్షణ కోసం వచ్చిన పోలీసులపై రాళ్లు బాటిళ్లతో దాడి చేయడం హేయమైన చర్యన్నారు. ప్రాజెక్టుల సందర్శన పేరుతో రోడ్‌షో చేస్తున్న చంద్రబాబు ప్రజల్లో స్పందన రాకపోవడంతో రానున్న ఎన్నికల్లో టిడిపి ఓటమి ఖాయమని నిస్పృహలో పడిపోయారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లో ఆదరణ పొందారని మరోమారు సిఎంగా జనం కోరుకుంటున్నారన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే రూట్ మ్యాప్‌కు విరుద్ధంగా టిడిపి కార్యకర్తలు పుంగనూరులోకి ప్రవేశించి గొడవలు చేయాలని ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకోవడం జరిగిందన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇంత దిగజారుడుతనానికి పాల్పడడం శోచనీయమన్నారు. తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆకాంక్షించారు. సమావేశంలో కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి,

మిగతా 2లో...

ప్రాధాన్యత భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త

విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం హౌసింగ్, ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం, రెవెన్యూ రీ సర్వే, జాతీయ రహదారులు, 4జి మొబైల్ సర్వీసెస్, భూసేకరణ, పిఆర్‌పిఆర్‌డి కింద ప్రభుత్వం ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామి, స్వామిత్ర, జాతీయ చేనేత దినోత్సవం, వ్యవసాయం, పశుసంవర్ధకశాఖ, డైరీ డెవలప్‌మెంట్, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర, వైఎస్ఆర్ అచీవ్మెంట్ అవార్డులు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఆర్ఓ గాయత్రిదేవి, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్‌జైన్, తదితరులు పాల్గొన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, తదితర భవనాల నిర్మాణాల్లో పురోగతి చూపించాలన్నారు. గడువులోపు ఆయా భవనాల నిర్మాణాలు పూర్తయ్యేలా

మిగతా 2లో...

బాబా మహాసమాధిని దర్శించుకున్న వెనుజుల ఉపాధ్యక్షురాలు

వెనుజుల ఉపాధ్యక్షురాలు, విదేశాంగ శాఖ మంత్రుల బృందానికి స్వాగతం పలుకుతున్న ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తి, ఆగస్టు 05, ప్రభాతవార్త

వెనిజుల దేశం ఉపాధ్యక్షురాలు డెల్సి ఎలోయిన రోడ్రిజ్, ఆ దేశ విదేశాంగ మంత్రి కాపయా రోడ్రిజ్‌లు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. భారత్ వెనుజుల దేశాల మధ్య జి20 సదస్సులో పాల్గొనేందుకు వారు విచ్చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు జి20 సదస్సు వెదికగా ముఖ్యభూమిక పోషించనుంది. ఆ పర్యటనలో భాగంగా శనివారం ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయంలో దిగారు. అక్కడ ఆ దేశ ఉపాధ్యక్షురాలు, మంత్రుల బృందానికి శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ ఘనస్వాగతంపలికారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన కారులో ప్రశాంతి నిలయం చేరుకున్నారు. స్థానిక శాంతి భవన్‌లో కాసేపు విడి చేసిన అనంతరం సాయికుల్వంత్ సభా మందిరం చేరుకున్నారు. అక్కడ బాబా మహాసమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ప్రణవిల్లిచేతులు జోడించి ప్రార్థించారు. అక్కడే కాసేపు ఆశీనులై ప్రార్థనలు చేసుకున్నారు. రోడ్రిజ్ మాట్లాడుతూ, బాబా వారి దయ వల్ల ప్రశాంతత పొందుతున్నానన్నారు. 2019 అక్టోబర్ 29న చివరిగా ప్రశాంతి నిలయంను సందర్శించామని, జ్ఞాపకాన్ని నెమరువేసుకున్నారు. రత్నాకర్‌తో వారు కాసేపు చర్చించారు. వారికి ఆయన బాబా చిత్రపటాలను బహూకరించారు.

బాబా మహాసమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచుతున్న వెనుజుల ఉపాధ్యక్షురాలు

కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి

కేంద్ర మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న బంగారు మల్లారెడ్డి

శెట్టూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త : బిజెపి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి శనివారం కేంద్ర పర్యటక శాఖ మంత్రి, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, గంగవరపు కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కలవడం జరిగింది. వారితో అనంతపురంపార్లమెంట్ పరిధిలో అభివృద్ధి గురించి చర్చించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కదిరిదేవరపల్లి నుంచి విజయవాడకు ఈ ప్రాంత ప్రజలు సౌకర్యార్థం ఒక నూతన రైలును ప్రారంభించాలని, అదే విధంగా జిల్లాలో ఇదివరకు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన రైలు మార్గాలకు సత్వరము సర్వే జరిపి నిధులు కేటాయించి సరైన సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారిని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో వీరితోపాటు అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు, సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, పట్టణ కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం - ఏపిటిఎఫ్ నేతలు

నూతన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

శెట్టూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండల ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శెట్టూరు మండల ఎపిటిఎఫ్ అధ్యక్షులుగా విజయ్ కుమార్‌ని ప్రధాన కార్యదర్శిగా దాసరి మురళీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ.. మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సేవలు అందించడంలోనూ, వృత్తిపట్ల ఎదురయ్యే సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ఏపిటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య, బి.వెంకటేషులు, రామ్మోహన్, మండల కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, ఈరన్న, శ్రీనివాసులు, రవి, కృష్ణ, పుష్పావలి, సిద్దార్థ, వీరభద్ర, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెజబ్బుతో అగ్రికల్చర్ సొసైటీ ఉద్యోగి మృతి

మృతుడు ఆంజనేయులు (ఫైల్ ఫోటో)

కంబదూరు,ఆగస్టు 5,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సొసొటీ కార్యాలయంలో క్లర్క్‌గా పనిచేస్తున్న తలారి ఆంజనేయులు(40) గుండె జబ్బుతో బాధపడుతూ శుక్రవారంరాత్రి హైదరాబాద్‌లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మృతి పట్ల సొసొటీ డైక్టర్ బాబురెడ్డి,కార్యాలయ సిబ్బంది ముత్యాలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతినికి భార్య రామలక్ష్మి, ఒక కుమారుడు, కూతులు ఉన్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వం తమను ఆతుకోవాలని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఆడుదాం ఆంధ్ర లోగో, మస్కట్ రూపకల్పనలో పాల్గొనండి

కొత్తచెరువు, ఆగస్టు 05, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీల నిర్వహణలో భాగంగా లోగో మరియు మస్కట్ రూపకల్పన పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఆసక్తిగలిగిన వారు పాల్గొనవలసిందగా తెలియజేశారు. వీటి రూపకల్పనను ఆగస్టు 10వ తేదిలోగా http://sports.ap.gov.in/#/ వెబ్‌సైట్‌కు పంపగలరని జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు జిల్లా చీఫ్ కోచ్ సంయుక్తంగా తెలియజేశారు.

మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి

కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త కొత్తచెరువు మండలం, వంగంపల్లి గ్రామంలో గ్యాస్‌లీకేజీ వల్ల మృతి చెందిన మహిళ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, మహిళలు, సిపిఐ, మహిళా సమాఖ్యనాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. మృతిచెందిన మహిళ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలనా ్నరు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జలక్ష్మిలు మాట్లాడుతూ, గ్యాస్ లీకేజీ వల్ల మహిళ మృతితో పాటు ఇల్లు కూడా ధ్వంసం అయ్యిందన్నారు. గ్యాస్ కంపెనీ వారు ఆ కుటుబానికి తగిన నష్టపరిహారం అందించాలని, అందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత వరకు ఆ కుటుంబాన్ని ఏ అధికారి విచారించలేదని, గ్యాస్‌లీకేజీకి కంపెనీ యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంటనారాయణ, రమణ, లక్ష్మిదేవి, భాను, లక్ష్మి, వంగంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

బదిలీలు,ప్రమోషన్లు పొందిన ఉపిధ్యాయుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి - ఏఫీటీఎఫ్

ధర్మవరం,ఆగస్టు 5,ప్రభాతవార్త: ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జూన్ నెలలో బదిలీలు,ప్రమోషన్లు పోందిన ఉపాధ్యాయులకు,ప్రధానోపాధ్యాయులకు జూన్,జూలై రెండు నెలల పెడింగ్ జీతాలను చెల్లించాలని ధర్మవరం దహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అడిట్ కనీకవనర్ బి.కె.ముత్యాలప్ప మాట్లాడుతూ వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.శంకర్‌నారాయణ,యస్.వాసుకుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శులు జగదీష్,సీనియర్ నాయకులు పి.క్రిష్ణమూర్తి,జె.నాగప్ప, సునితమ్మ, శ్రీనివాసులు,శివానంద,హేమంత్ కుమార్,చెన్నుడు,తిప్పన్న, హరిబాబు, శేఖర్,గోపి,ఈశ్వరయ్య,అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

మాజీ మంత్రికి సన్మానం

మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులను సన్మానిస్తున్న దృశ్యం

బొమ్మనహాల్, ఆగస్టు 5ప్రభాతవార్త : మాజీ మంత్రి టిడిపి పిలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులకు శనివారం బొమ్మనహాళ్ ఐ టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మ ఆట్లాడుతూ.. ఐ టిడిపి కమిటీలో ఎంపిక చేయడంపై బొమ్మనహాళ్ ఐ టిడిపి అధ్యక్షులు కుమారస్వామి, కావలి రవిలు కాలవ శ్రీనివాసులును సన్మానించారు. అనంతరం వారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి శాయా శక్తుల పని చేస్తామని, 2024 ఎన్నికల్లో కష్టపడి పార్టీని ముందుకు తీసుకొస్తామని వారు అన్నారు. వీరితోపాటు ఐ టిడిపి నాయకులు రాయదుర్గం అధ్యక్షులు మోహన్‌రాజు, కె.శ్రావణ్‌కుమార్, కె.శ్రీనివాస్, ఏఎంవన్నూరుస్వామి, బి.శంకర్,కావలిఅమరేష్ పాల్గొన్నారు.

అధిక శ్రావణమాసం ప్రత్యేక పూజలు

బొమ్మనహాల్, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో శనివారం అధిక శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్‌స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి వేద మంత్రాలతో పన్నీటి స్నానాలు ఆచరించి సువర్ణకిరీటం, వెండి కవచం, తమలపాలకుల పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు ఉచిత ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర్, అన్నదాన కమిటీ అధ్యక్షులు రామాంజినేయులు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఓ కె.నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, ఆలయ సిబ్బంది ఓబన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనఘోష.. జనసేన భరోసా

కరపత్రాలను పంపిణీ చేస్తున్న బెలుగుప్ప మండల జనసేన అధ్యక్షులు

బెలుగుప్ప, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండల కేంద్రంలో జనఘోష జనసేన భరోసా అనే నినాదంతో బెలుగుప్ప గ్రామంలో జనసేన మండల నాయకులు ఖాసీం శెట్టి సుధీర్ ఆధ్వర్యంలో బెలుగుప్ప గ్రామ ప్రజలకు ఇంటింటికీ వెళ్లి జనసేన పార్టీ గుర్తు గ్లాస్‌కు ఓటు వేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గౌతమి కుమార్ ఆధ్వర్యంలో జనఘోస జనసేన భరోసా అనే నినాదంతో ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అడుగు జాడల్లో నడుస్తామని ప్రజలకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌పార్టీ ముఖ్యమంత్రి చేస్తున్న అవినీతిని అంతమొందించేందుకు నడుం కడతామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కి ఒక్కసారి ఛాన్స్ ఇవ్వాలని గ్రామ ప్రజల ఓటర్లను అడిగారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గం, జనసేన మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జగన్, పెద్దిరెడ్డి పోస్టర్లను దగ్ధం చేసిన తెదేపా నాయకులు

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 05, ప్రభాతవార్త

పోస్టర్లను దగ్ధం చేస్తున్న తెదేపా నాయకులు

చంద్రబాబుపై చిత్తూరు జిల్లా పుంగనూరులో మంత్రి పెద్ది రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని నిరశిస్తూ తెదేపా నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పెద్ది రెడ్డి పోస్టర్లను తగులబెట్టారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటకనాగేపల్లి బ్రిడ్జి సమీపంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఈ సందర్భంగా నిరసన కారులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే ఉంచారు. ఈ సందర్భంగా నాయకులు మాటాల్డఉతూ, చంద్రబాబు చేపట్టిన నీటి ప్రాజెక్టులు విధ్వంసంపై తలపెట్టిన యుద్ధభేరి కార్యక్రమానికి విశేష స్పందన చూసి వైసిపి నాయకులు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలుచేపట్టడం దారుణమన్నారు. ఆనాడువైఎస్.జగన్ పాదయాత్రలో ఎక్కడా టిడిపి శ్రేణులు అధికారంలో ఉన్న కూడా ఎలాంటి దాడులకు పాల్పడలేదని, ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా అధికార పార్టీ నాయకులు దాడులకు దిగడం వారిఅరాచకాలు ఏమిటోతెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపికన్వీనర్ రామాంజినేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్తచలపతి, జిల్లా పార్టీ కార్యదర్శి గూడూరు ఓబిలేసు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆంబులెన్స్ రమేష్, నాయకులు మాల మనోహర్, గంగాద్రి, గాజుల రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులుగా గిర్రాజు రవి ఎంపిక

అధ్యలుగా ఎన్నికైన గిర్రాజు రవి

ధర్మవరం,ఆగస్టు 5,ప్రభాతవార్త: భారతదేశంలోనే ధర్మవరం పట్టు చీరలకు ప్రసిద్ధిగాంచింది.ఇటీవల కోన్ని నెలల కిందట ధర్మవరం వ్యాపారస్తులపై విజయవాడకు చెందిన ఓ వ్యాపారి తీవ్రంగా దాడి చేస్తూ అవమానపరిచారు.దీంతో పలు రాష్ట్రలలో ఈ ఘటన పట్ల తావ్రంగా నిరసనలు,సమ్మేలు జరిగాయి.భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవడానికి ఒక కమిటీ అవసరమని ధర్మవరం వ్యాపారస్తులు భావించారు. అనంతరం శుక్రవారం రాత్రి ఎట్టకేలకు వ్యాపారస్తుల వద్ద చట్టపరేనా 340 మంది ద్వారా సభ్యత్వాలు స్వీకరించారు.అధ్యక్షులుగా గిర్రాజు రవి,చింత బాలకృష్ణ పోటి పడ్డారు.గిర్రాజు రవికి 169 ఓట్లు రాగా,చింత బాలకృష్ణకు 148 ఓట్లు రావడం జరిగింది.దీంతో 21 ఓట్ల తేడాతో గిర్రాజు రవి విజేతగా నిలచారు.అనంతరం అధ్యక్షులుగా అధికారికంగా ప్రకటించడంతో తోటి వ్యాపారస్తులు గిర్రాజు రవికి అభినందనలు తెలుపుతూ ఘనంగా శాలువాతో సత్కరించారు.నన్ను అధ్యక్షులుగా ఎన్నుకోన్న వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరలోనే కమిటీని కూడా ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల గృహనిర్బంధం..అరెస్ట్

టిడిపి కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్న దృశ్యం

హిందూపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త చిత్తూరు జిల్లా పుంగనూరు వద్ద శుక్రవారం జరిగిన దుర్ఘటనల క్రమంలో వైసిపి ప్రభుత్వం, పోలీసుల తీరును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ హిందూపురంలో శనివారం ఉదయం ఆందోళన చేయాలని నిర్ణయించగా పలువురు నాయకులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. అయినప్పటికి మరికొందరు నాయకులు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోకోకు దిగే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని బలవంతంగా ఈడ్చుకుని వాహనాల్లో వేసి స్టేషన్‌కు తరలించారు. ఈ విషయాలపై టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, తదితరులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారని శాంతియుతంగా నిరసన చేయాలనుకున్న తమను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యంటూ వారు తీవ్రంగా ఖండించారు.

బిజెపితోనే మైనార్టీల అభివృద్ధి

-బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు

కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త : ముస్లిం మైనార్టీల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడి అనేక సంక్షేమ పథకాలు తెచ్చారని బిజెపితోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్‌బాజీ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బిజెపి నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కదిరి బిజెపి మాజీ ఎమ్మెల్యే పార్థసారధి హాజరయ్యారు. మొదట ఆపార్టీ మైనార్టీలకోసం అమలు చేస్తున్న వివరాలతో ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ముస్లింల కోసం అమలు చేస్తున్న పథకాలను పేర్లతో సహా ఉదహరించారు. ఈ పథకాలను ఆంధ్రప్రదేశ్‌లోని జగన్ ప్రభుత్వం పక్కదారిపట్టించి రాష్ట్రంలోని 80లక్షలమంది ముస్లింలకు ద్రోహం చేసిందని ఘాటుగా విమర్శించారు. ముస్లింలను ఓటుబ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేం ద్ర ప్రభుత్వం స్కీంలను అందచేస్తుంటే ఈ ప్రభుత్వం స్కాములుచేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో గతటిడిపి ప్రభుత్వంలో ముస్లింలకు అందించిన పథకాలను కూడా అందివ్వకుండా జగన్ సర్కార్ ద్రోహం చేస్తుందన్నారు. ముస్లింలను బిజెపి నుండి దూరం చేసి విభజన చేసేందుకు వైసిపి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని నిర్ణయించి తాము రాయలసీమలోని రాయచోటి, హిందూపురం, నంద్యాల తదితర చోట్ల పర్యటనలు చేస్తున్నామని వారు వివరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అల్లర్లు సృష్టించడం అమానుషం

-మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ

మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త : ఉద్దేశ్యపూర్వకంగా పోలీసులపై, వైసిపి కార్యకర్తలపై టిడిపి వారు అల్లర్లకు దిగి దాడులు చేయడం అమానుషమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ ఖండించారు. శనివారం ఆమె ఈ మేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల్లో వున్న ఆదరణ చూసి ఓర్వలేక ఉద్దేశ్యపూర్వకంగానే చ ంద్రబాబునాయుడు రెచ్చగొట్టేలామాట్లాడి దాడులకు ప్రేరేపించారన్నారు. ఎన్నికుట్రలు కుతంత్రాలు పన్నినా వైసిపి వున్న జనాధరణను అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

నిరుపయోగంగా స్వర్ణాంధ్ర కార్పోరేషన్ సులభ్ కాంప్లెక్స్

ప్రశాంతి గ్రామ్‌లో నిరుపయోగంగా ఉన్న సులభ్ కాంప్లెక్స్

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), ఆగస్టు 05, ప్రభాతవార్త

పుట్టపర్తి పట్టణ పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లోని శ్రీసత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో స్వర్ణాంధ్ర కార్పోరేషన్‌చే నిర్మించిన సులభ్ కాంప్లెక్స్ నిరుపయోగంగామారింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యచికిత్సల నిమిత్తం నిత్యంతో వందల మంది రోగులు, వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రశాంతి గ్రామ్‌ను సందర్శిస్తుంటారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ భవన సముదాయాల యందు డిఎంహెచ్ఓ, వెటర్నరీ, డిపిఓ, డిసిహెచ్ఓ, ఎపిఎంఐపి, మహిళా సాధికారత సంస్థ, జిల్లారిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ తదితర కార్యాలయాలు ఉండడంతో వివిధ పనుల నిమిత్తం అనేక మంది ఆయా కార్యాలయాలను సందర్శిస్తుంటారు. గతంలో కంటే ఇప్పుడు జనాల రద్దీ విపరీతంగా పెరగడంతో వారిలో మధుమేహ వ్యాధి గ్రస్తులు, మహిళలు,చిన్న పిల్లలు, వృద్ధులు మరుదొడ్డి సదుపాయాలు లేక తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో నిరుపయోగంగా మారిన ఈ సులభ్ కాంప్లెక్స్‌ను మున్సిపాలిటీ వారు పునరుద్ధరించినట్లు అయితే వివిధ పనులనిమిత్తం జిల్లాకేంద్ర కార్యాలయాలకు, అటు ఆసుపత్రికి విచ్చేసే ప్రజలకు ఎంతోఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈసులభ్ కాంప్లెక్స్‌కు మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

నేడు శాంతి నిరసన ర్యాలీ

ధర్మవరం,ఆగస్టు 5,ప్రభాతవార్త: మణిపూర్ జరుగుతున్న దారుణ మారుణకాండకు నిరసనగా ఆదివారం పట్టణంలోని పురవీధుల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు శాంతి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ధర్మవరం యునైటెడ్ పాస్టర్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు షేక్ మోజస్, సుధాకర్‌రెడ్డి, సాల్మన్ కమిటీ సలహాదారులు శ్యామ్యూల్,సుందర్ సింగ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మణీపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు అతిదారుణంగా ఉన్నాయని ప్రభుత్వాలు ఇప్పటికైనా విచారణ చేపట్టి న్యాయం చేయాలని వారు కోరారు.కావున క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఎపిటీఎఫ్ నిరసన

డిప్యూటి తహశిల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏపిటీఎఫ్ నాయకులు

డి.హిరేహాళ్ ఆగస్టు 5 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు చేసి రెండు నెలలు గడుస్తున్నా జీతాలు చెల్లించక పోవడం దారుణమని ఎపిటీఎఫ్ నాయకులు రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసనలు తెలిపి డిప్యూటి తహశిల్దార్ బసవకుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. శనివారం సాయంకాలం ఎపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్‌రెడ్డి మండల ఎపిటిఎఫ్ నాయకులతో కలసి ఈ నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ నిర్లక్ష్య దోరణిని ఎండగట్టారు. ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు, రీఅపోర్షన్ ద్వారా సర్దుబాటు జరిగి రెండు నెలలు కావస్తున్నా జీతాలు చెల్లించలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. వందలాది పాఠశాలల్లో హెడ్మాస్టర్ పోస్టు రద్దుచేయడంతో ఆ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోగా కొత్తగా ఎంఈఓ 2 మంజూరుచేసి నియామకాలు జరిగినప్పటికి వారికి కూడా జీతాలు చెల్లించలేదని వినతిలో తెలిపారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించక పోవడంపై ప్రభుత ్వ నిర్లక్ష్యంను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్ల ఫెడరేషన్ సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఇందులో మండల ఎపిటీఎఫ్ నాయకలు అధ్యక్షులు కె.ఎన్.పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శి బి.జాఫర్, ఉపాధ్యక్షులు వి.దేవరాజునాయక్, ఉపాధ్యయులు తిప్పేస్వామి, బి.ఆర్.సురేష్, ఎల్.శ్రీనాథ్, హులకుందప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విచారించా అంత బాగుంది...జిసిడిఓ


విద్యార్థినిలను విచారిస్తున్న జిసిడిఓ వాణిదేవి

డి.హిరేహాళ్ ఆగస్టు 5 ప్రభాతవార్త : విద్యార్థినిలను విచారించా ఆహార విషయంలో ఎలాంటి సమస్యలు లేవని భోజనం నాణ్యంగా రుచికరంగా ఉంటుందని విద్యార్థినిలు చెప్పారని జిసిడిఓ వాణిదేవి తెలిపారు. శనివారం ఆమె డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కెజీబీవీ పాఠశాలను విద్యాధికారి లక్ష్మణ్ తో కలసి తనిఖీ చేశారు. జిసిడీఓ కెజీబీవీ తనిఖీ వచ్చిన సమాచారం తెలుసుకున్న విలేకరులు ఆమెను కలసి గురువారం 6వ తరగతి విద్యార్థినిలు ఇద్దరు కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం ఆమె దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. అందుకు స్పందించిన అధికారి ఈ విషయంపైనే విచారణకు రావడం జరిగిందని అస్వస్థతకు గురైన విషయం బాధిత విద్యార్థినలను విచారించగా కడుపునొప్పి వంచిందని తెలిపారన్నారు. పురుగుల అన్నంలో పురుగులు ఉన విషయం ఆమె దృష్టకి తీసుకెళ్ళగా వంకాయలో పురుగు వచ్చిందని విద్యార్థినిలు తెలిపారని అన్నం సక్రమంగా ఉంటుందని ఎలాంటి లోపం లేదని విద్యార్థినిలు రాతపూర్వకంగా ఇచ్చారని ఆమె విలేకరులకు తెలిపారు. విద్యార్థినిల స్నానపు గదులకు తలుపులు పాడయ్యాయని తెలిపారని విద్యార్థినిలకు సౌకర్యంగా తలుపులు మరమ్మతులు చేయిస్తామని ఆమె చెప్పారు. వంట వండే విషయంలో శ్రద్ధగా ఉండాలని లేదంటే చర్యలు తప్పవని వంట వారిని హెచ్చరించడం జరిగిందని, వంట వండే సమయంలో తనిఖీలు చేయాలని ఎన్.ఓ.శిల్ప, ఇతర సిబ్బందిన ఆదేసించడం జరిగిందని ఆమె తెలిపారు. కెజీబీవీల్లో విద్యార్థినిలకు విద్యా బోదన, నాణ్యమైన ఆహారం అందించడంలో ఇతర సౌకర్యాల కల్పనలో తాత్సారం చేస్తే పాలనా పరమైన చర్యలు తప్పవని ఆమె చెప్పారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గాల సమీక్ష నిర్వహణ

మొదటిపేజి తరువాయి... నియోజకవర్గంలో సంతృప్తికర స్థాయిలో అభివృద్ధి పనులు జరిగాయని, పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ సమీక్షలో సిపిఒ ప్రశాంత్‌కుమార్, గుంతకల్లు ఆర్డీఒ రవీంద్ర, హౌసింగ్ పిడి కేశవనాయుడు, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లానాయక్, పిఆర్ ఎస్ఇ భాగ

విద్యార్థుల్లో ఉన్నత భావాలను పెంపొందించాలి

- న్యాక్ చైర్మన్ ప్రొఫెసర్ దామోదర్ మిశ్రా

మాట్లాడుతున్న న్యాక్ చైర్మన్ ప్రొఫెసర్ దామోదర్ మిశ్రా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

గొప్ప చరిత్ర కలిగిన కళాశాలను సందర్శించడం చాలా ఆనందదాయకమని న్యాక్ చైర్మన్ప్రొఫెసర్ దామోదర్ మిశ్రా పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన న్యాక్ బృందం పర్యటన శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో దామోదర్ మిశ్రా మాట్లాడారు. విద్యార్థుల్లో ఉన్నత భావాలను పెంపొందించాలన్నారు. కళాశాల మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహానుభావులు ఇక్కడ పని చేయడం కళాశాల ఉన్నతిని తెలియజేస్తోందన్నారు. అధ్యాపకుల పనితీరు ఎంతో ఉన్నతంగా ఉందని, మీరు నిరంతరం విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని సూచించారు. అనంతరం సభ్యులు రామచంద్రమోహన్ మాట్లాడుతూ.. నీలం సంజీవరెడ్డి వంటి ఎందరినో రాబోయే 100 సంవత్సరాల్లో తయారు చేయాల్సిన అవసరం కళాశాలకు ఉందన్నారు. ఇందుకోసం అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఇంత గొప్ప కళాశాలకు సందర్శించడం, ఇక్కడి విద్యార్థులు, అధ్యాపకులతో రెండు రోజులపాటు ఉండటం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. తర్వాత ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండు రోజులపాటు కళాశాలలో పర్యటించి తమకు అమూల్యమైన సలహాలను ఇచ్చి న్యాక్ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. తర్వాత న్యాక్ బృందం నివేదికను ప్రిన్సిపాల్, న్యాక్ కోఆర్డినేటర్ అచ్యుతానందకు అందజేశారు. కార్యక్రమంలో న్యాక్ సభ్యులు సుజాత, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్

పోటీలను ప్రారంభిస్తున్న డీఈఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఐఈడి విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు నగరంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో శనివారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమానికి డిఇఓ, ఏపిసీ ఎం.సాయిరామ్ ముఖ్య అతిథిగా హాజరై స్పోర్ట్స్ మీట్‌ని ప్రారంభించారు. 50 మీటర్లు, 100 మీటర్లు రన్నింగ్ పోటీలు, షాట్‌పుట్, లాంగ్ జంప్, బోసిగేమ్, స్లోవాక్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేయడం జరిగింది. భోజనం వసతి కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివైఈఓ పద్మప్రియ, ఎంఈఓ-2 సరితాదేవి, అసిస్టెంట్ ఐఈడి కో-ఆర్డినేటర్ షమా, మండల ఐఈడి కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలపై దళిత రక్షణ యాత్ర

- కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు

సమావేశంలో పాల్గొన్న దృశ్యం

అనంతపురం,క్లాక్‌టవర్ ఆగస్టు 5,ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దళితుల సమస్యల పరిష్కారానికి దళిత రక్షణ యాత్ర కార్యక్రమంను నిర్వహించాలని భావించాయి.ఈ సందర్భంగా చార్టర్ ఆఫ్ డిమాండ్స్ పై చర్చా వేదిక కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.వెంకట్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరిల ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్చా వేధికలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప,జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి,మాల మహానాడు జిల్లా నాయకులు గడ్డం ముత్యాలు,ఎస్సీ జన సంఘం నాయకులు సాంబ,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర కుమార్,ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య,ఉరుముల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు యు.సోమశేఖర్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తులసమ్మ,నాగరాజు,జిల్లా కమిటీ సభ్యులు అక్కులప్ప.శివ.నల్లప్ప,శ్రీరాములు,నాగభూషణం,ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు పుల్లన్న,నాగేంద్ర కుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.26 చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌తో దళిత రక్షణ యాత్రను రాష్ట్ర జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని తెలియజూశారు.అన్ని నియోజకవర్గ కేంద్రాలలోను, మండలాలలోను నిర్వహిస్తూ దళిత,గిరిజన సంఘాల మద్దతును కూడకట్టు కుందామని తెలిపారు.ఈ నెల 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కుల రక్కసి,క్విట్ మతోన్మాదం కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామన్నారు.

నులిపురుగుల నివారణ పోస్టర్లు అవిష్కరణ

గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

కూడేరు,ఆగస్టు 5,ప్రభాతవార్త

ఈ నెల 10వ తేదిన జరగనున్న జాతీయ నులాపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకోని విస్తృత అవగాహన పెంపోందించేదుకు మండల అభివృద్ధి అధికారి డిఎం కమల్ భాషా ఆధ్వర్యంలో శనివారం ఎంఈఓ చంద్రశేఖర్-1,సాయి కృష్ణ-2,అంగన్వాడి సూపర్వైజర్ అరుణలు గోడపత్రికలను అవిష్కరించారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలకు గోడపత్రికలు సంబంధిత నివేధిక పత్రాలు అందించి సిద్దంగా ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో మండల సామాజిక ఆరోగ్య అధికారి మోహన్ బాబు,వరలక్ష్మి,సూపరైకవజర్ రవీంద్ర,ఏఎన్ఎం సుశీల తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

- డిఎస్‌ఓ శ్రీనివాసరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిఎఫ్‌ఓ వి.శ్రీనివాసరెడ్డి

శనివారం అనంతపురం నగరం లోని స్థానిక ది ట్రెల్లిస్ పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎఫ్ఓ, వి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవాలని సూచించారు. అలాగే అగ్ని భద్రతపై అవగాహన, ప్రాముఖ్య తను చాటారు. అనంతరం పాఠశాల చైర్మన్ శ్రీకాంత్‌వడ్డ మాట్లాడుతూ.. నాయకత్వ పాత్రలలో నిమగ్నమవ్వడం ద్వారా, విద్యార్థి నాయకులు నిర్ణయం తీసుకోవడం, సమస్య పరిష్కారం, సానుకూల పాఠశాల సంస్కృతిని పెంపొందించడంలో అమూల్యమైన అనుభవాలను పొందుతారన్నారు. 28 జులై 2023న నిర్వహజంచిన పాఠశాల ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులందరినీ అభినందించారు. 2023-24వ సంవత్సరానికి నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులతో ప్రమాణ శ్రీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య కమిటీ సభ్యురాలు అమిత ప్రియ ప్రధానోపాధ్యాయురాలు డి.భార్గవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ఎపిటిఎఫ్ నేతలు నిరసన

నిరసన తెలియజేస్తున్న ఎపిటిఎఫ్ నేతలు

అనంతపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త బ్యూరో

ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శనివారం తహశీల్దారు కార్యాలయం ఎదుట డి.డేనియల్, పి.రాందాస్‌రెడ్డి జోనల్ బాధ్యతలు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల ఉత్తర్వులు 47 ప్రకారం బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ప్లస్-2 పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు, ఎంఈఓ-2లుగా చేరిన ప్రధానోపాధ్యాయులకు రెండు నెలలు అయినా వేతనాలు అందించకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా జీతాలు లేని ఉపాధ్యాయులు దాదాపు 3వేల మంది ఉన్నారన్నారు. రాందాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు ప్రాథమిక పాఠశాలలు చాలా వరకు పిల్లల చేరికలు బాగా తగ్గిపోయాయని అందువల్ల పాఠవాలల విలీనం ఆపివేయాలని డిమాండ్ చేశారు. వీటిపై ప్రభుత్వం సరైన సమయంలో ఉత్తర్వులు ఇచ్చి సమస్యను పరిష్కరించకపోతే కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. డేనియల్ మాట్లాడుతూ.. విలీన పాఠశాలల్లో ఉపాధ్యాయులకు వారానికి 48 పీరియడ్లు చేయించడం సరైంది కాదని, ఎన్నికల హామీలలో సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. పురపాలక సంఘ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యంను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎపిటిఎఫ్ బాధ్యులు, మండల ఎపిటిఎఫ్ బాధ్యులు ఉపేంద్ర, సూర్యనారాయణరెడ్డి, ఆరోగ్యస్వామి, ఓబమ్మ, నిరంజన్, వందలమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్

తన అభిమానులతో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త

మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ శనివారం మండలంలోని పాపినేపాళ్యం, గుమ్మేపల్లి, ఏకుల నాగేపల్లి, కల్లుమడి, ఇల్లూరు గ్రామాల్లో ఆత్మీయ కలయిక పేరిట పర్యటించారు. ఆయన వెంట డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదాగాంధీ, భాస్కర్‌రెడ్డి, పూల భాస్కర్, రామ్‌చరణ్‌యాదవ్, వనమాల నాగరాజు, ఓబిరెడ్డి, బండి రామాంజినేయులు, అంజి, ఫకృద్దీన్, తిరుపాల్, నరసింహులు, నల్లపరెడ్డి, రాముడు, ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణపై అవగాహన సదస్సు

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నులిపురుగల నివా రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంఈఓ నరసింహరాజు, తరిమెల మెడికల్ ఆఫీసర్ ఫిర్దోషి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్స్ ఆధ్వర్యంలో నులిపురు గల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫిర్దోషి మాట్లాడుతూ.. ఈనెల 10వ తేది నుంచి ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్ర, 2 సంవత్సరాలు పైబడిన పిల్లల నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర చొప్పున ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ నీలోఫర్ కుమారి, ఎంపిహెచ్ఓ వెంకటరమణ, సూపర్‌వైజర్ సుధాకర్, అశ్వర్థనారాయణ, నాగమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, కౌశల్య, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

వైకాపా శ్రేణులపై దాడిని ఖండించిన శ్రీకాంత్‌రెడ్డి

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త

ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి

శుక్రవారం పుంగనూరులో వైకాపా శ్రేణుల పై టీడీపీ కార్యకర్తలు దాడి చేయడాన్ని వైఎస్ఆర్‌సిపి నాయకులు ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. శని వారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మొదటగా టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, టీడీపీ పక్కా స్కెచ్‌తోనే పోలీసులపై వైకాపా శ్రేణులపై దాడులకు దిగారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే వైసీపీ శ్రేణులు తిరగబడితే రాష్ట్రంలో మీరు ఎక్కడా తిరగలేరని వారు హెచ్చరించారు. తమ నాయకుడు జగన్ శాంతి యుతంగా ఉండాలని సూచిస్తున్నారని, లేకపోతే పరిస్థితి మరోలా ఉండేదన్నారు.

అర్బన్‌బ్యాంకు చైర్మన్ గృహనిర్బంధం

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

గృహనిర్బంధం చేసిన దృశ్యం

పుంగనూరులో మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడుపై వైసిపి నాయకులు వీధి రౌడీలుగా రాళ్లు, కర్రలు, బీర్ బాటిళ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తూ అనంతపురం అర్బన్‌బ్యాంకు చైర్మన్ మురళీధర్ శాంతియుత నిరసనకు దిగుతున్నారన్న విషయం తెలుసుకున్న అనంతపురం మొదటి పట్టణ పోలీసులు ఆయనను గృహనిర్బంధం చేశారు. అనంతరం చైర్మన్ తన ఇంటిలోనే శాంతియతంగా ప్రభుత్వంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రికి రక్షణ కల్పించాల్సింది పోయి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఈ నెల రెండవ శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగా అనంతపురం పుట్టపర్తి జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్ కేసులను పరిష్కారం చూపాలన్నారు. ఫోక్సో బాధితులకు పరిహారం అందచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డీఓ కొండయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

జిల్లా అధ్యక్షురాలిగా ఎంపికైన నాగమణి

మహిళలు హక్కులపై అవగాహన కలిగి వుండాలని జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం వ్యవస్థాపకులు అధ్యక్షులు సుమిత్రానందన్ తెలిపారు. నందమూరినగర్ లోని జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిమిత్రానందన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాయత్రి, న్యాయవాది మధుసూదన్‌శాస్త్రి, రాష్ట్ర సలహాదారు సభ్యులు భరద్వాజ్, జిల్లా అధ్యక్షులు నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచారహక్కును తెలుసుకుని అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఇందులో జిల్లా అధ్యక్షురాలిగా నాగమణి, జిల్లా గౌరవాధ్యక్షురాలుగా జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా సునీత, న్యాయ సలహాదారునికి శ్రీనివాసులు, కోశాధికారిగా లక్ష్మీ, జిల్లా సలహాదారు సభ్యురాలుగా పద్మావతి, తదితరులను ఎన్నుకున్నారు.

గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం

- 10న కలెక్టరేట్ ఎదుట బిజేపి నాయకుల మహా ధర్నా

కూడేరు,ఆగస్టు 5,ప్రభాతవార్త

మాట్లాడుతున్న బిజేపి నాయకులు

గ్రామాలు స్వతంత్రంగా వ్యవహరించ గలగాలి. సోంత అవసరాల కోసం ఇతరులపై ఆదారపడకూడదు, స్వావలంబన సాధించాలి, గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాలు, పంచాయతీలు వాటి సర్పంచ్‌ల సమస్యలరై బిజేపి పార్టీ సమర శంఖం పూరిస్తున్నట్లు బిజేసి జిల్లా అధ్యక్షులు సవధిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.అందులో భాగంగానే ఈ నెల 10వ తేదిన కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్,బిజేసి మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భూకబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి

- రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కూడేరు,ఆగస్టు 5,ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రంలో కబ్జాకు గురైన భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధినం చేసుకోవాలని కోరుతూ మండల తహశీల్దార్ శేషారెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మాట్లాడుతూ మండలంలో లన్యక్రాంతమైన భూములను,కబ్జాకు గురైన భూములను తక్షణమే స్వాధినం చేసుకోవాలని అనంతవెంకటరెడ్డి కాలనీకి ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజురు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్ శిరాంమ్‌పేట ఆంజనేయులు,విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు చొలసముద్రం శ్రీరాములు,ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,కార్యదర్శి మారెన్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

-మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

నార్పల సత్యనారాయణరెడ్డి

మండల కేంద్రంలోని తిక్కస్వామి దేవాలయంలో ఈ నెల 8వతేదీన ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న ఉచిత గుండె వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి నిపుణులు హాజరైన వారికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గుండె సమస్యలతో బాధపడేవారు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

పట్టాలను రద్దుచేస్తాం : తహశీల్దార్

విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న అదికారులు

బుక్కరాయసముద్రం ఆగస్టు 5 ప్రభాతవార్త

ఇంటి నిర్మాణం పనులు చేపట్టిని లబ్దిదారుల పట్టాలను రద్దు పరచి అర్హులైన వారి మంట్టాలు మంజూరు చేస్తామని తహశీల్దార్ రమాదేవి అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండలం తహశీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తహశీల్దార్ రమాదేవితోపాటు ఎంపిడిఓ విజయభాస్కర్.హౌసింగ్‌డిఇ శ్రీమనారాయణ, ఎఇ రాజశేఖర్‌రెడ్డి,వెలుగు ఎపిఎం మద్దిలేటి పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు నవరత్నాలు పేదలందరికి ఇల్లు పథకం కింద బుక్కరాయసముద్రం మండలంలో 32 జగనన్న కాలనీలలో ఇల్లు లేని నిరుపేదలకు 3233 మందికి గృహాలను మంజూరు చేయడం జరిగినది.వీటిలో 1387 మంది లబ్దిదారులు పనులు ప్రారంభించి వివిద దశల్లో నిర్మాణం పనులు కొనసాగుచున్నాయి.1846 మంది లబ్దిదారులు నిర్మాణం పనులు చేపట్టలేదు.రెవెన్యూ,హౌసింగ్ అదికారుల సిఫారస్‌మేరకు నోటీసులు జారిచేసిన నిర్మాణం పనులు చేపట్టని వాకి పట్టాలను రద్దు పరుస్తామన్నారు.గృహనిర్మాణం పనులు చేపట్టని లబ్దిదారులు వెంటనే ఇంటి నిర్మాణం పనులు చేపట్టాలని లబ్దిదారులను ఆదేశించారు.

వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణతో తల్లీబిడ్డల ఆరోగ్యం

- సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి.

వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ కీట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి.

అనంతపురం రూరల్,ఆగస్టు05ప్రభాతవార్త:

వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణతో తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం కట్టకిందపల్లి పంచాయితీలోగల అంగన్‌వాడి కేంద్రాలలో గర్భవతులకు,బాలింతలకు వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ సరుకుల కీట్లను సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని గర్భిణీలు,బాలింతలు,చిన్న పిల్లల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకుని వారికి మరింత పౌష్టికరమైన సరుకులు అందించాలని ఉద్దేశ్యంతో వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ పథకంను సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకరావడం జరిగిందని కావున ఈ పథకంను ప్రతి ఒక్క బాలింతలు,గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,అంగన్‌వాడి టీచర్స్ శివలీలా, లక్ష్మిదేవి,వర్కర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడిని ఖండించిన టీడీపీ నేతలు

ధర్నా చేస్తున్న టీడీపీ నేతలు

శింగనమల, ఆగస్టు 5 ప్రభాతవార్త

పుంగనూరులో చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడిని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం చంద్రబాబునాయుడు పుంగనూరు నియోజకవర్గంలో ప్రాజెక్టులపై సమరభేరి కార్యక్రమంలోభాగంగా గ్రామంలోకి వెళ్తున్న నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడిని నిరసిస్తూ మండల పరిధిలోని పెరవలి క్రాస్ వద్ద జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిల సూచనల మేరకు టీడీపీ నేతలు దేగల కృష్ణమూర్తి, గోరంట్ల మారుతినాయుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లో నారా చంద్రబాబు నాయుడుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు నాయుడుపై దాడికి పాల్పీడ్డారని వారు విమర్శించారు. అనంతరం వీరిని పోలీసులు అరెస్టు చేసి శింగనమల పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచీ కత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, సి.వెంకటేష్, దండు వెంకటేష్, శింగనమల గ్రామ క మిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, పెరవలి సర్పంచు రాజు, వెంకటరాముడు, చెంద్రాయుడు, ఓబులేసు, లక్ష్మానాయక్, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, కాటమయ్య, వీరాంజినేయులు, దాల్ వీరనారాయణ, ఎరిస్వామి, తరిమెల చిరంజీవి, శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ వెరిఫికేషన్ సజావుగా పూర్తి చేయండి

ఓటరు వెరిఫికేషన్ నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి ఆదినారాయణ సూచనల మేరకు 42వ డివిజన్ యూనిట్ ఇన్‌చార్జ్ వి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతపురం అర్బన్ పరిధిలో 66, 67, 70, బూత్‌లకు సంబంధించి బూత్ లెవెల్ ఆఫీసర్‌తో కలిసి ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా సజావుగా ఓటర్ వెరిఫికేషన్ జరపాలని కోరారు. ఇందులో భా

రాజకీయంగా చంద్రబాబు దివాళా తీశాడు

- ఉద్దేశపూర్వకంగానే దాడులకు ప్రేరేపన
- చంద్రబాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ ఆగస్టు05 ప్రభాతవార్త

రాజకీయంగా చంద్రబాబు దివాళా తీశాడని, ఉద్దేశ పూర్వకంగానే పోలీసులు, వైకాపా నాయకులపై దాడులకు ప్రేరేపిస్తున్నాడని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మండిపడ్డారు. మండలపరిధిలోని మావటూరులో సర్పంచ్ నాగరాజుతో కలసి ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబుకు పిచ్చి పట్టిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికి రాని ప్రజాదరణ, మానాయకుడు జగన్మోహన్‌రెడ్డి వస్తున్నందుకు ఓర్వలేక ఇలాంటి పిచ్చి పనులు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఉన్న పుంగనూరును ఘర్షణవాతవరణం సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కల్పించారని విమర్శించారు. పోలీసులపై రాళ్లు దాడి చేసి,వాహనాలు తగులబెట్టడం హేయమైన చర్య అన్నారు. రూట్‌మ్యాప్‌లోని పుంగనూరుకు అదేపనిగా వెళ్లి వైసీపీ నాయకులను రెచ్చగొట్టడం చంద్రబాబు నీచరాయకీయాలకు నిదర్శనమన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాలిగోటికి కూడా నీవు సరిపోవని ఘటుగా విమర్శించారు. అతి దగ్గరల్లో ప్రజలు నీ బట్టలు విప్పి కొట్టే రోజులు వస్తాయని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ గుట్టూరుశ్రీరాములు, మండలపార్టీ కన్వీనర్ నాగలూరుబాబు, రాష్ట్ర ఉప్పర కార్పోరేషన్ డైరెక్టర్ నరసింహప్ప, పెనుకొండపట్టణ పార్టీ కన్వీనర్ బోయ నరసింహులు, నాయకులు రామోహ్మన్‌రెడ్డి, వైశాలి జయప్ప, వెంకటరామిరెడ్డి, బాబు, తయ్యుబ్, సద్దాం, శ్రీరాములు, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ వాదిని అడ్డుకోవడమా !?

- తిరుగుబాటుకు సిద్ధమైన జనం - వైసిపి కొమ్ముకాస్తున్న పోలీసులు - పరిటాల శ్రీరామ్

మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్; జూలై 5 ప్రభాతవార్త

అభ్యుదయవాది నారా చంద్రబాబునాయుడును అడ్డుకోవడం ఏమిటని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షాన నిలచి సాగునీటి ప్రాజెక్టులను సందర్శించి వాటి దుస్థితిని తెలుసుకునేందుకు చంద్రబాబునాయుడు పర్యటన చేయడంలో వైసిపికి అభ్యంతరం ఏమిటని ఆయన నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై నిరుపయోగంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను గుర్తించి అధికారంలోకి వచ్చాక వాటిని వినియోగంలోకి తెచ్చి రైతులకు మేలుచేసే లక్ష్యంతో చంద్రబాబు ఈ పర్యటన చేపట్టినట్లు ఆయన తెలిపారు. గత టిడిపి పాలనలో పలు ప్రాజెక్టులు, కాలువలు, రిజర్వాయర్ల నిర్మాణాలను ప్రారంభించారని, పలు ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిచేసిన విషయం తెలిసిందేనన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన ప్రాజెక్టులను కూడా చంద్రబాబు పూర్తిచేసిన విషయం కూడా విదితమేనన్నారు. అయితే టిడిపి ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనులను పక్కనపెట్టిన జగన్ ప్రభుత్వం తమ వక్రబుద్ధిని చాటుకుందన్నారు. శుక్రవారం పుంగనూరులో చంద్రబాబునాయుడుపై జరిగిన దాడులను ఖండిస్తూ శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు పర్యటనకు నీరజనాలు పడుతున్న అశేషజనవాహినిని గమనించిన అధికారపార్టీ నాయకులు తట్టుకోలేక పోతున్నారని వాపోయారు. ఎలాగైనా చంద్రబాబు పర్యటనను నిర్వీర్యం చేయాలన్న దుర్బుద్ధితో ఆటంకాలు కల్పిస్తోందని ఆరోపించారు. అధికారపార్టీ వారి ఆగడాలను గమనిస్తున్న ప్రజలు వైసిపి మూకలపై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు. ఇందుకు పులివెందులలో జరిగిన ఉదంతమే నిదర్శనమన్నారు. చంద్రబాబు సభను అడ్డుకునేందుకు వచ్చిన వైసిపి నాయకులను జనం పరుగెత్తించిన సంఘటన తెలిసిందేనన్నారు. దీంతో పులివెందులలో జగన్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టం అయ్యిందన్నారు. పుంగనూరులో జరిగిన దాడులను సైతం తిప్పికొట్టిన జనం చంద్రబాబు సభను విజయవంతం చేశారని తెలిపారు. చంద్రబాబు కాన్వాయ్‌పై చేస్తున్న దాడులను టిడిపి శ్రేణులు ఎక్కడికక్కడ తిప్పికొడుతూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అంగళ్ళు, పుంగనూరుతో పాటు పులివెందులలో గొడవలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల మనస్సుల నుండి మరల్చేందుకే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పుంగనూరులో వైసిపి నాయకులతో పాటు పోలీసులు చంద్రబాబు సభకు వచ్చిన జనంపై రాళ్ళదాడి చేయడం విడ్డూరమన్నారు. ఈ సంఘటన దేశంలోని యావత్ పోలీసు శాఖ సిగ్గుపడాల్సిన ఉదంతమన్నారు. ప్రజల పక్షాన నిలవాల్సిన పోలీసుల్లో కొంతమంది వైసిపికి కొమ్ము కాస్తున్నారనడానికి ఇది నిదర్శనమన్నారు. ఆ పోలీసులు యూనిఫారం తొలగించుకుని వైసిపి కండువాలు కప్పుకోవాలని ఆయన సూచించారు. రక్షకబటులైన పోలీసులే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలతో పోలీసులు ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్నారని ఆయన తెలిపారు. ఇప్పుడు వైసిపి నాయకులు చేస్తున్న దాడులు తమకు గుణపాఠాలుగా మారతాయని, తాము అధికారంలోకి రాగానే ఇలాంటి ప్రతి సంఘటనలు చోటుచేసుకుంటాయని ఆయన సూచించారు. 'నీవు నేర్పిన విద్యే నీరజాక్ష అన్న నానుడిని ఆయన గుర్తుచేశారు. కత్తి అటువైపునే కాదు ఇటువైపు కూడా తెగుతుందన్నది వైసిపి నాయకులు గ్రహించాలని తెలిపారు. జరుగుతున్న దుర్గటనలను చూస్తూ ఉండిపోయే కాలాలు పోయాయని ఆయన హెచ్చరించారు. ఇలాంటి విష సంస్కృతిని విడనాడాలని ఆయన హితవుపలికారు. తాము సమస్యలపై పోరాడుతున్నది, ఇబ్బంది పడుతున్నది, కేసులు పెట్టించుకుంటున్నది, మాటలు పడుతున్నది ప్రజల కోసమేనని గ్రహించాలని తమ నాయకుడు చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. ప్రజల కోసం దేనికైనా సిద్ధంగా ఉండాలని ఆయన తమకు ఉద్బోదించినట్లు తెలిపారు. అన్యాయం రాజ్యమేలుతున్నప్పుడు ప్రజలు మడికట్టుకుని కూర్చోరాదని, ఎదురుతిరిగి పోరాటానికి దిగాలని భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునునికి చెప్పిన గీత సారాంశాన్ని తమకు బోధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్‌కుమార్, ఫణికుమార్, రామాంజనేయులు, వేణుగోపాల్‌రెడ్డి, మహేష్ చౌదరి, పరిసే సుధాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగ అమిలినేని సురేంద్రబాబు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనంతపురం.ఆగస్టు 5,ప్రభాతవార్త:

అనంతపురం స్థానిక కోర్టు నందు ఎస్ఆర్‌సి ఆఫీస్ ముందర శనివారం అమిలినేని సురేంద్రబాబు 57 జన్మదిన సందర్భంగా కేక్ కట్ చసి,రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటుచేసి జన్మదిన వేడుకలను అభిమానులు, మిత్రులు, సిబ్బంది సమక్షంలో ఘనంగ నిర్వహించారు. అనంతపురం నగర శివారుల్లో ఉన్న అనాథ ఆశ్రమాలకు ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులను పంపిణి చేయడంతో పాటు ప్రతి ఆశ్రమంలోను కేక్ చేయించి వారి ఆశిస్తులను పొందడం జరిగింది. రక్తదాన శిభిరంలో సురేంద్రబాబు రక్తదానం చేయగా, ఆయనతో పాటు మిత్రులు, కార్యాలయ సిబ్బంది, అభిమానులు 100 మంది రెడ్ క్రాస్ సంస్థ నిర్వహణలో రక్తదానం చేయడం జరిగింది. సురేంద్రబాబు మాట్లాడుతూ ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు ఎంత మందికి సేవ చేస్తున్నామన్నదే ముఖ్య మని, మా తల్లిదండ్రుల స్ఫూర్తితో మిత్రుల సహకారంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నాని, సేవ చేయడంలో ఉన్న తృప్తి మరెందులోను లేదని ఇంకా మరింత ప్రజా సేవచేయలని ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహిధర్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు దేవినేని ధర్మతేజ, అవినాష్ చౌదరి(చిన్నా), నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

నిజాలు నిర్భయంగా చాటండి

- టీడీపీ సోషియల్ మీడియాకు కాలవ పిలుపు
- వైసీపీ పేటీఎం బ్యాచ్ చేస్తున్న అసత్యాలను తిప్పికొట్టాలి
- విప్ కాపు అవినీతి,అక్రమాలను మీడియాలు ఎండగట్టాలి
- టీడీపీ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలి
- సెల్ఫీ ఛాలెంజ్‌లకు అశేష ఆదరణ

మాట్లాడుతున్న కాలవ

రాయదుర్గం,ఆగస్టు 5,ప్రభాతవార్త:

తెలుగుదేశం సోషియల్ మీడియా వాస్తవాలను,టీడీపీ చేసిన అభివృద్ధి, వైసీపీ పేటిఎం బ్యాచ్ చేస్తున్న అసత్యా ప్రచాల ఆరోపణలను ప్రజలకు తెలియ పరుచడంలో ప్రధాన పాత్ర పోషించాలని మాజి మంత్రి పోలిట్ బ్యూకో సభ్యలు కాలవ శ్రీనావాసులు పిలుపునిచ్చారు. రాయదుర్గంలో ఏర్పాటు చేసిన సోషియల్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆక్రమార్జనే ధ్యేయంగా కోట్లు సంపాదించాడన్నారు. రాయదుర్గం అభివృద్ధి మరచి ఆర్థికంగా కాపు అభివృద్ధి చెందాడని కాలవ ఆరోపించారు. వేదవతి,హగరి నదుల్లో అక్రమంగా ఇసుకను రాత్రిళ్లు కర్ణాటకకు తరలిస్తున్నాడన్నారు. తాను చెపట్టిన 50 వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లకు అశేష ఆదరన లభిస్తుందన్నారు. ప్రతి సోమవారం విడుదల చేస్తున్న సెల్ఫీ ఛాలెంజి వీడియోను విస్తృతంగా ప్రచారం చేయవలసి బాధ్యత సోషియల్ మీడియా కార్యకర్తలపై ఉందన్నారు. తాను ఎవ్వరితో నయా పైసా అధించకుండా రాయదుర్గ అభివృద్ధికి కృషి చేశానన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకున్నారు. రాబోయే సాధారన ఎన్నికల్లో సోషియల్ మీడియా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జి.వి.ఎస్.మారుతి, నియోజకవర్గ ఐ టీడీపీ అధ్యక్షుడు మోహన్‌రాజ్, నియోజకవర్గ ఆర్టిఎస్ అధ్యక్షులు భజంత్రి కృష్ణ మండల ఐ టీడీపీ అధ్యక్షులు కుమార్, రవీంత్ర, గాదిలింగ, కృష్ణ నాయక్, సంజీవ, మారుతి, పర్వతరెడ్డి, వెంకట కృష్ణ, రవి, రంగనాథ్, పోతన్న, అలికన్న, శ్రీపతి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన టీడీపీ కార్యకర్తలు

పుంగనూరు ఘటనపై నిరసన చేపట్టిన మాజీ ఎంపీ నిమ్మల

నిమ్మల క్రిష్టప్పను పోలీస్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోరంట్ల,ఆగస్టు 5,ప్రభాతవార్త:

పుంగనూరులో తెదేపా వర్గీయులపై జరిగిన ఘటనకు నిరసన వ్యక్తం చేస్తూ మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప ఆధ్వర్యంలో శనివారం గోరంట్ల పట్టణ నడిబోడ్డున గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తామంటూ బయలుదేరారు, సీఎం డౌన్ డౌన్ అంటూ మాజీ ఎంపి నిమ్మల క్రిష్టప్ప, గోరంట్ల మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలతో నిరసనలు తెలుపుతూ పోలీస్ స్టేషన్ ముందుకు రావడంతో, సిఐ సుబ్బారాయుడు, సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌రు తరలించారు. అనంతరం పోలీసు స్టేషన్ సంతకాలు తీసుకోని క్రిష్టప్ప అనుచర వర్గాన్ని తమ ఇళ్లకు పంపించారు. ఈ సందర్భంగా నిమ్మల క్రిష్టప్ప తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరసనలు చేసే హక్కు లేదా! జెడ్ స్లస్ భద్రత ఉన్నా ప్రతి పక్ష నేత రాష్ట్రంలో పర్యటించే పరిస్థితి లేదంటే ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవాలి. ఇదేనా మిప్రభుత్వం పరిపాలనా అంటూ, ఇంతకీ పోలీస్ వ్యవస్త ప్రజల కోసం పనిచేయడం మానేసి జగన్‌కు అనుకూలంగా పని చేస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రోజులు మీకు దగ్గర పడ్డాయి. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, మీరు జాగ్రత్తగా ఉంటే మీకే మేలు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల అంబరీష్, నిమ్మల శిరీష్, నిమ్మల శ్రీధర్, సుబ్రహ్మణ్యం, హ:పయ్య, నారాయణస్వామి, టవల్ నరసింహులు, మాజీ స్టోర్ డిలర్ నరసింహులు, పనికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరూ తప్పనిసరిగా చేనేత దుస్తులు ధరించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 05, ప్రభాతవార్త ప్రతినిధి:

స్వాతంత్ర సాధనకు మొట్టమొదటి మెట్టు అయిన స్వదేశీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన చేనేతకు గౌరవం ఇచ్చేలా ఆగస్టు 7న నాడు ప్రతి ఒక్కరూ చేనేత దుస్తులనే ధరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. 1905లో స్వాతంత్ర సమరం తీవ్రంగా జరిగే రోజులలో ఆగస్టు 7న విదేశీ దుస్తులను బహిష్కరించాలని స్వదేశీ దుస్తులను ధరించాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధానిలో ఈ ఉద్యమాన్ని చేపట్టారన్నారు. అప్పటి నుండి భారతీయులురాట్నంపై వడిచే చేనేత దుస్తులను వేసుకోవడం, విదేశీ వస్తువుల బహిష్కరణ చేయడం జరిగిందన్నారు. స్వాతంత్ర సమరంలోఇది ఒక ప్రధాన ఘటంగా భావించిన దరిమల భారతదేశంలో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. భారత దేశ స్వాతంత్ర సమరంలో ప్రత్యేక పాత్ర వహించిన ఈ విదేశీ దుస్తుల నిరాకరణ అత్యంత ప్రాధాన్యమైనదిగా భావించి ఆగస్టు 7న ఉద్యోగులు, కుటుంబంలో ఉండే సభ్యులు, కార్మికులు, రైతులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఈ జాతీయ చేనేత దినోత్సవం రోజున తప్పనిసరిగా చేనేత దుస్తులు ధరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పుంగనూరు ఘటనకు చంద్రబాబు ప్రధాన కారణం

- రాజకీయంగా పోటీ పడలేకే చంద్రబాబు నీచ రాజకీయాలు
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 5 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన ఘటనకు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రధాన కారణమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కళ్యాణదుర్గం, గుంతకల్లు నియోజకవర్గాల సమీక్ష సమావేశాన్ని శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లాకలెక్టర్ గౌతమి, జడ్పిచైర్మన్ బోయగిరిజమ్మ, ఎమ్మెల్యేలు, ఎంపి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల సమీక్షలు పూర్త అయ్యాయని, రానున్న రోజుల్లో మిగిలిన నియోజకవర్గాలు సమీక్షలు పూర్తి చేస్తామన్నారు. ప్రధానంగా పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా ఇక పోటీ పడలేమని భావించిన చంద్రబాబు నాయుడు పుంగనూరు ఘటనకు తెరలేపారన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చంద్రబాబుకు అలవాటేనని విమర్శించారు. కాలేజీ రోజుల నుంచి చంద్రబాబునాయుడుకు నేనే టార్గెట్ అని ఆరోపించారు. మా ప్రాంతంలో 3 ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతుంటే తనకు మంచి పేరు వస్తుందన్న బాధతో కేసులు వేయిస్తూ ఆ నిర్మాణాలు ఆపివేయించారని విమర్శించారు. హంద్రీనీవా పనులు చేసేది ఎన్‌సిపి కంపెనీ అని అది కూడా నాపైనే వేసి నింద మోపాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన టీడీపీ నేతలు ఏమని ఫిర్యాదు చేశారని, టీడీపీ వారు పోలీసులను కొట్టామని ఫిర్యాదు చేశారని ఎద్దేవా చేశారు. పుంగనూరులో బైపాస్‌లో వెళ్తామని పోలీసులకు రోడ్‌మ్యాప్ ఇచ్చిన టీడీపీ నేతలు ఉన్నఫలంగా పుంగనూరు టౌన్‌లోకి వెళ్లాలని చూశారన్నారు. ఉన్నట్టుండి రూటు మారితే చంద్రబాబునాయుడుకి ఏమైనా జరుగుతుందన్న భయంతో పోలీసులు అనుమతించ లేదన్నారు. అయితే టీడీపీ కార్యకర్తలను చంద్రబాబు రెచ్చగొట్టి పోలీసులపై దాడికి ప్రేరేపించారని ఆరోపించారు. కాన్వాయ్‌లో వచ్చే టప్పుడు తుపాకులు, రాళ్లు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు వైఖరిని దిగజారుడు రాజకీయాన్ని రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారని స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పాలకవర్గ సభ్యలు కృషిచేయాలి..ఎమ్మెల్యే పద్మావతి

వ్యవసాయ మార్కెట్ యార్డ్ పూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న సునీత

బుక్కరాయసముద్రం ఆగష్టు 5 ప్రభాతవార్త

శింగనమల మార్కెట్‌యార్డ్ పాలకవర్గం రైతు సంక్షేమానికి కృషిచేయాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పిలుపునిచ్చారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి సమీపంలో ఉన్న వెటర్నరీ ట్రైనింగ్ సెంటర్ నందు శింగనమల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటి సభ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు అనంతపురం ఎంపి తలారిరంగయ్య హాజరైనారు. మార్కెట్ యార్డ్ నూతన కమిటి చైర్మన్‌గా భామిరెడ్డి సునీత, వైస్ చైర్మన్‌గా యం గీత తోపాటు 13 మంది డైరెక్టర్లు వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి పి.కేదర్నాథ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు కమిటి సభ్యలు రైతులకు అందుబాటులో ఉంటు రైతు సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి మీవంతు సహకారం అందించాలన్నారు. మార్కెట్‌ను అన్ని విదాలుగా అభివృద్ధి చేయాలన్నారు. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అనంతరం నూతన పాలక వర్గం ఎమ్మెల్యే పద్మావతికి ఆలూరి సాంబశివారెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి ప్రజాప్రతినిదులు, అదికారులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కదిరి వ్యవసాయ పరిశోధన స్థానాన్ని సందర్శించిన జాతీయ పరిశోధన సంస్థ డైరెక్టర్

కదిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త

కదిరి వ్యవసాయ పరిశోధన స్థానాన్ని జాతీయ పరిశోధన సంస్థ డైరెక్టర్ డా.ఎస్‌కె.బేర శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధన స్థానంలోని వివిధ బాగాలలో జరుగుతున్న పరిశోధనలను, విత్తనోత్పత్తి కార్యక్రమాలను సందర్శించారు. డాక్టర్ సంపత్ కుమార్ పరిశోధన స్థానం గురించి ప్రగతిని, పరిశోధన ఫలితాలను విడుదలైన వివిధరకాల వివరాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పరిశోధన స్థానంలో జరుగుతున్న పంట పొలాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విత్తనోత్ప త్తిలో జాతీయ అవార్డు అందుకున్న శాస్త్ర వేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ప్రసన్నరాజేష్, డా.వేమణ, డా.చెంద్రాయుడు, డాక్టర్ నీలిమా, డా.వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జాతీయ పరిశోధన సంస్థ డైరెక్టర్

లండన్ విద్యార్థులచే 'పంచ మహాభూత్' అద్భుత ప్రదర్శన

ప్రశాంతి నిలయంలో సాయిభక్తుల కోలాహాలం

పుట్టపర్తి, ఆగస్టు 05, ప్రభాతవార్త

యునైటెడ్ కింగ్‌డమ్ లండన్ దేశానికి చెందిన సాయి విద్యార్థులు పంచ మహాభూత్ సాంస్కృతిక, నృత్యం నాటిక అద్భుతంగా ప్రదర్శించారు. ఆ దేశానికి చెందిన సుమారు 300 మందికిపైగా సాయి భక్తులు విద్యార్థులు పత్తి యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సమస్తలోక సుఖినోభవంతు అనే నాటక ప్రదర్శన కళ్ళకు కట్టినట్లు అనేక నాటక ప్రదర్శన కళ్ళకు కట్టినట్లు చేసి చూపారు. ఐదు మానవతా విలువలు ఐదు మూలకాలను భద్రపరచడం ద్వారా మాతృభూమిని ఎలా రక్షంచగలవనే సందేశాత్మక సాంస్కృతిక నాటిక ప్రదర్శన ఆహుతులను అలరించింది. పంచమహాభూతాలు సృష్టికి మూలం అన్న ఇతివృత్తాంతంతో కూడిన నాటిక రత్తి కట్టించారు. అనంతరం సంగీత విభావరి భక్తి గేయాలాపనలు ఆలపించారు. లండన్ దేశానికి చెందిన శ్రీసత్యసాయి సేవా ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు ప్రతాప్ టక్కర్ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టి ఆర్.జె.రత్నాకర్ భక్తులకు ప్రసాదాలు, బహుమతులు ప్రదానం చేశారు.